- గౌరీ లంకేశ్ కేసు నిందితులకు బెయిల్
- స్టార్‌షిప్ ప్రయోగం విజయవంతం
- గుజరాత్‌లో 5 వేల కోట్ల డ్రగ్స్ సీజ్
- వానరులుగా నటించి జైలు నుంచి పరారీ
- 17 వేల మంది ఉద్యోగులపై బోయింగ్ వేటు!!

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



సోమవారం MONDAY 14.10.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12 Pages: 12 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 109 || వెల (Price) రూ.6.50 | ఏకాదశి


సోమవారం, సూర్యోదయం: 6-07, సూర్యాస్తమయం: 5-55. స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరత్ రుతువు, ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం తిథి: ఏకాదశి ఉదయం 6-43 వరకు, తదుపరి ద్వాదశి తెల్లవారుజామున 3-44 వరకు. నక్షత్రం: శతభిషం రాత్రి 12-44 వరకు. వర్జ్యం: ఉదయం 9-26 నుంచి ఉదయం 10-53 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-25 నుంచి పగలు 1-12 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-45 నుంచి పగలు 3-32 వరకు. రాహుకాలం: ఉదయం 7-39 నుంచి ఉదయం 9-06 వరకు. అమృత కాలం: సాయంత్రం 6-10 నుంచి రాత్రి 7-38 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# కలుషిత నీటికి ఇద్దరు బలి

## మరో 120 మందికి పైగా అస్వస్థత

- నారాయణఖేడ్, సంగారెడ్డి దవాఖానల్లో చికిత్స
- పండుగ పూట సంజీవన్‌రావుపేటలో విషాదం
- ఐదు రోజులుగా నిలిచిపోయిన మిషన్ భగీరథ నీళ్లు
- జంతు కళేబరాలు పడేసిన బావినుంచి నీటి సరఫరా
- ఊరంతా వాంతులు, విరేచనాలతో కలకలం


సాయమ్మ



మహేశ్

నారాయణఖేడ్, అక్టోబర్ 13 : ఆనందంగా పండుగ జరుపుకోవాల్సిన ఆ ఊరిలో ఒక్కసారిగా కల్లోలం రేగింది. కలుషిత నీరు తాగి ఇద్దరు మృతిచెందగా మరో 120 మందికి పైగా అస్వస్థతకు గురికావడం స్థానికంగా విషాదం నింపింది. ఐదు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోగా, జంతు కళేబరాలు పడేసిన బావి నుంచి సరఫరా చేసిన నీటిని తాగడంతో పండుగ పూట పదుల సంఖ్యలో గ్రామస్తులు వాంతులు, విరేచనాలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేటలో జరిగిన ఈ ఘటన రాష్ట్రమంతటా కలకలం సృష్టించింది. ఐదు రోజుల నుంచి మోటర్లు పని చేయడం లేదన్న కారణంతో గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరాను నిలిపివేశారు. ప్రత్యామ్నాయంగా గ్రామంలోని ఓ బావి నీటిని బీసీ కాలనీలోని ట్యాంకు ద్వారా సరఫరా చేశారు. ఈ నీటిని తాగిన ప్రజలు ఒక్కసారిగా వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పరిస్థితి విషమించి, సకాలంలో వైద్యం అందక ఈ నెల 10న మహేశ్(28), 11న సాయమ్మ (87) ఒక్క రోజు వ్యవధిలోనే చనిపోయారు. అస్వస్థతకు గురైనవారిని నారాయణఖేడ్, సంగారెడ్డి సర్కార్ దవాఖానలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మరికొందరికి ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి చికిత్స చేస్తున్నారు. నీటిని సరఫరా చేసిన బావిలో కుక్కలు ఇతర జంతువుల కళేబరాలు ఉండడం మూలంగానే 8వ పేజీలో


సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేటకు కలుషిత నీటిని సరఫరా చేసింది ఈ బావి నుంచే..

## ఈ పాపం సర్కారుదే

- మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి
- మిషన్ భగీరథ నిర్వహణ పట్టదా? 8
- సురక్షిత నీటి సరఫరా ఎందుకు నిలిపివేశారు?
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్


- మండలిలో ప్రతిపక్షనేతగా సిరికొండ

శాసన మండలిలో ప్రతిపక్ష నేతగా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన సిరికొండ మధుసూదనాచారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెప్తున్న హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, దేశపతి శ్రీనివాస్ తదితరులు

# రేవంత్ హయాంలో రాజ్యాంగం ఖూనీ

- చీఫ్‌విప్‌గా పట్నంను ఎలా నియమిస్తారు?
- ఆయన ఏ పార్టీ వారికి విప్ జారీ చేస్తాడు?
- పెండింగ్‌లోనే పట్నంపై అనర్హత పిటిషన్
- మహేందర్‌రెడ్డికి బీఆర్‌ఎస్సే విప్ జారీ చేస్తది
- మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపాటు

"మార్చి 15న పట్నం మహేందర్‌రెడ్డి చీఫ్‌విప్ అని సీఎస్ ఉత్తర్వులిచ్చారు. అలాంటప్పుడు జూన్ 2, ఆగస్టు 15, సెప్టెంబర్ 17 సందర్భంగా జెండా ఆవిష్కరణలకు వెళ్లే అతిథిగా ఆయనను ఎమ్మెల్సీగా ఎందుకు చూపించారు. ఒకే వ్యక్తికి సంబంధించిన హోదాల విషయంలో భిన్నమైన ఆదేశాలు ఎందుకు వెలువడ్డాయి. ఈ విషయమై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం. - హరీశ్‌రావు"

హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ) : శాసనమండలిలో చీఫ్ విప్‌గా పట్నం మహేందర్‌రెడ్డి నియామకం రాజ్యాంగ విరుద్ధమని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నదని మండిపడ్డారు. బీఆర్‌ఎస్‌కు చెందిన ఆయనను ప్రభుత్వ చీఫ్ విప్‌గా ఎలా నియమిస్తారని నిలదీశారు. ఆయనపై శాసన మండలి చైర్మన్‌కు బీఆర్‌ఎస్ ఇచ్చిన అనర్హత పిటిషన్ పెండింగ్‌లోనే ఉన్నదని గుర్తుచేశారు. 'సాంకేతికంగా, మండలి చైర్మన్ మండలి సమావేశాల సందర్భంగా జారీ చేసిన బులెటిన్‌లో కూడా పట్నం మహేందర్‌రెడ్డి బీఆర్‌ఎస్ సభ్యుడిగానే ఉన్నారు. ఇప్పుడు ఆయనను కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్‌గా నియమించింది. బీఆర్‌ఎస్ సభ్యుడిగా ఉన్న ఆయనకు బీఆర్‌ఎస్ పార్టీ విప్ జారీచేస్తే ఆయన పాటించాల్సిందే.. మరి కాంగ్రెస్ సభ్యులకు పట్నం మహేందర్‌రెడ్డి ఇచ్చే విప్ చెల్లుతుందా?' అని హరీశ్ ప్రశ్నించారు. పట్నం మహేందర్‌రెడ్డి ఇప్పుడు ఎవరికి విప్ జారీ చేస్తారని, అధికార పార్టీ సభ్యులకా లేక ప్రతిపక్ష పార్టీ సభ్యులకా? అంటూ ఎద్దేవా చేశారు. ఆయన విప్ జారీ చేస్తడా? లేక బీఆర్‌ఎస్ ఇచ్చిన విప్‌ను పాటిస్తాడా? అని ప్రశ్నించారు. ఆదివారం శాసనమండలిలో మీడియా ఇష్టాగోష్ఠిలో హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రత్యర్థి పార్టీ వారిని చీఫ్ విప్ చేస్తే ఏ పార్టీకి ఆయన విప్‌జారీ చేస్తాడని విస్మయం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ సర్కారు రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నదనేందుకు పట్నం నియామకమే మరో ఉదాహరణ అని, పీఏసీ, చీఫ్ విప్‌ల ఎంపిక విషయాల్లో ఇది స్పష్టంగా అర్థమవుతున్నదని 2వ పేజీలో




# సారే రావాలి కేసీఆరే కావాలి

- తెలంగాణ పల్లెల్లో దసరా రోజున అదే చర్చ
- ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన అక్కాపూర్ వాసులు

దసరా పండుగకు ఈసారి పల్లెలకు చేరిన ప్రజల మధ్య ఒకే చర్చ. కేసీఆర్ పదేండ్ల పాలన, కాంగ్రెస్ 10 నెలల పాలన మధ్య అంతరం మీదే అందరి చర్చ. రైతుబంధు, రుణమాఫీ, హైడ్రా కూల్చివేతలు, కరెంటు కోతలు, గురుకులాలు ఇలా అనేక అంశాల మధ్య ప్రజలు ఆసక్తిగా చర్చించుకోవడం కనిపించింది. ఇప్పటికే బతుకమ్మ, దసరా పండుగ నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందంటూ విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం అక్కాపూర్‌లో 'కేసీఆర్ మాకు కావాలి. కేసీఆర్ మళ్లీ రావాలి' అంటూ దసరా రోజున గ్రామస్థులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కేసీఆర్ పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు.




# ప్రొఫెసర్ సాయిబాబా కన్నుమూత

## నిమ్స్‌లో చికిత్స పొందుతూ తుది శ్వాస

- వెంటాడిన కేంద్రం.. 9 ఏండ్లు కారాగారం
- 90% వైకల్యమున్నా కనికరించని ప్రభుత్వం
- అర్బన్ నక్సల్ ముద్ర.. గత మార్చిలో నిర్దోషిగా
- మృతికి పలువురు ప్రముఖుల సంతాపం
- నేడు అంతిమ యాత్ర, 'గాంధీ'కి పార్థివదేహం

హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ): అణచివేతల ఆనవాళ్లను అడుగడుగునా ధిక్కరించిన ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ గోకరకొండ సాయిబాబా (జీఎన్ సాయిబాబా) తన వీల్ చెయిర్‌కు శాశ్వత సెలవు ప్రకటించారు. 'నేను చావును నిరాకరిస్తున్నాను' అని ఏనాడో ప్రకటించిన ఆయనను చివరికి మృత్యు వు అణువణువూ ఆక్రమించింది. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సాయిబాబా (57) హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారం కన్నుమూశారు. ఆయనకు భార్య వసంత, కుమార్తె మంజీరా ఉన్నారు. సాయిబాబాకు గత నెల 28న ఆపరేషన్ జరిగింది. గాల్ బ్లాడర్‌ను (పిత్తాశయాన్ని) తొలగించి స్టంట్ వేసిన చోట చీము పట్టడంతో తీవ్రమైన పొత్తికడుపు నొప్పి, హైఫీవర్‌తో బాధపడ్డారు. వైద్యులు చీమును తొలగించినప్పటికీ సాయిబాబా పరిస్థితి మరింత క్షీణించిందని, డాక్టర్లు ఎంత ప్రయత్నించినా కోలుకోలేకపోయారని ఆయన భార్య తెలిపారు.

### పేద రైతు కుటుంబంలో జన్మించి

ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో 1967లో పేద రైతు కుటుంబంలో పుట్టిన సాయిబాబా పోలియో వ్యాధి బారిన పడటంతో ఐదేండ్ల వయసు 2వ పేజీలో


## నేడు గ్రూప్-1పై హైకోర్టు తీర్పు

- కేసులపై ముగిసిన వాదనలు
- తీర్పును రిజర్వ్ చేసిన కోర్టు 3
- 21 నుంచి మెయిన్స్ నిర్వహణకు సిద్ధమవుతున్న టీజీపీఎస్సీ
- నేటి నుంచి హాల్ టికెట్ల డౌన్‌లోడ్
- మెయిన్స్‌పై ప్రభావం పడుతుందా?



## ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ దారుణ హత్య

- ముసుగు దుండగుల కాల్పులు
- తమ పనేనన్న బిష్ణోయ్ గ్యాంగ్
- ముగ్గురు నిందితుల అరెస్ట్ 7




ఆదివారం వరంగల్ జిల్లా గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో సీఐ కుర్చీలో కూర్చున్న మంత్రి కొండా సురేఖ

# మళ్లీ రేఖ దాటిన సురేఖ!

- సొంత పార్టీ ఎమ్మెల్యే రేవూరితో కయ్యం
- పరకాలలో దసరా పండుగ ఫ్లెక్సీల రచ్చ
- పక్క నియోజకవర్గంపై పెత్తనానికి యత్నం
- ఆటోలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి హల్‌చల్
- ఇన్‌స్పెక్టర్ కుర్చీలో కూర్చొని దబాయింపు
- ఎమ్మెల్యే రేవూరి వర్గీయులపై కేసులకు పట్టు
- తమవారిపై చర్యలు తీసుకోవద్దని వార్నింగ్
- సీఐ, ఏసీపీ, డీసీపీలపై చర్యలకు డిమాండ్

## మరో వివాదంలో మంత్రి కొండా

వరంగల్, అక్టోబర్13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : మంత్రి కొండా సురేఖ మరోసారి వివాదాస్పద చర్యలతో వార్తల్లోకెక్కారు. మొన్నటికి మొన్న సినీనటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై అనుచిత వ్యాఖ్య లు చేసి వివాదానికి కారణమైన ఆమె, ఇప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయ ఆధిపత్యం కోసం సొంత పార్టీ ఎమ్మెల్యేతోనే కయ్యానికి దిగారు. పక్క నియోజకవర్గంలోని పోలీస్‌స్టేషన్‌కు ఆటోలో వెళ్లి కాంగ్రెస్సోళ్లపైనే కేసులు పెట్టాలని పట్టుబట్టారు. ఏకంగా ఇన్‌స్పెక్టర్ కుర్చీలోనే కూర్చొని హల్‌చల్ 3వ పేజీలో

# అప్పు పుట్టలే.. రుణమాఫీ కాలే

- డిసెంబర్ 9 నాటికి పూర్తిచేస్తాం
- ఈ ఏడాది రెండో పంటకు రైతు భరోసా
- రైతు సదస్సులో మంత్రి తుమ్మల



అశ్వారావుపేట, అక్టోబర్ 13: అప్పు పుట్టకపోవడం వల్లే రైతు రుణమాఫీ ప్రక్రియ ఆలస్యమైందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ అధినాయకురాలు సోనియా గాంధీ పుట్టిన రోజైన డిసెంబర్ 9నాటికి రుణమాఫీ పూర్తి చేస్తామని ప్రకటించారు. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేటలోని పామాయిల్ ఫ్యాక్టరీలో ఆయిల్‌పాం సాగుపై శనివారం నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా రుణమాఫీ పూర్తికాకపోవడానికి రుణం లభించకపోవడమే కారణమని తెలిపారు. అయినప్పటికీ 3వ పేజీలో

## ముగ్గురు మంత్రులు.. ఖాళీ కుర్చీలు

- భట్టి, తుమ్మల, పొంగులేటి సభకు రైతుల గైర్హాజరు
- పండుగ పూట కార్యక్రమం ఏర్పాటుపై కస్సుబుస్సు 8
- రుణమాఫీ కాలేదని, రైతు భరోసా లేదని అసహనం



# బోనస్ వచ్చేనా?

## సన్నధాన్యానికి సర్కారు మెలిక

- ముందు మద్దతు ధర.. తర్వాతే బోనస్ ?
- రెండు వేర్వేరుగా చెల్లించేందుకు చర్యలు
- ప్రభుత్వ తీరుపై రైతుల్లో అనుమానాలు
- ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఒకేసారి చెల్లించవచ్చు: అధికారులు

హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ): సన్న ధాన్యానికి బోనస్‌పై సర్కారు మరో మెలిక పెట్టింది. మద్దతు ధరతో పాటే బోనస్ పైసలు రైతుల ఖాతాలో జమ చేయడంలేదని తెలిసింది. ముందు మద్దతుధర చెల్లించి ఆ తర్వాతే బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్టు సమాచారం. దీంతో రైతులకు మద్దతు ధర, బోనస్ రెండు వేర్వేరుగా అందనున్నాయి. ఈ నిర్ణయంపై రైతుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. వారు ప్రభుత్వ చిత్తశుద్ధిపై అనుమానం వ్యక్తంచేస్తున్నారు. మద్దతు ధర పైసలు చెల్లించడంలోనే ఆలస్యం చేస్తున్న ప్రభుత్వం.. ఇక బోనస్ ఎప్పుడు ఇస్తుందోనన్న సందేహాలు రైతుల్లో 3వ పేజీలో

# ఐపీఎస్.. పైసావసూల్!



- మట్కాగ్యాంగ్, క్రికెట్ బెట్టింగ్, పేకాట క్లబ్, భూదందాలు
- చర్చనీయాంశంగా కొందరు పోలీసు ఉన్నతాధికారుల తీరు
- చర్యలకు వెనుకాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం 3